18.04_Thur-Tharanam 1-8.qxd 4/17/2024 8:01 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

గురువారం ఏప్రిల్ 18 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - శుక్ల పక్షంతిథి:దశమి సా6.55 వరకువారం:గురువారం (బృహస్పతివాసరే) నక్షత్రం:ఆశ్రేష ఉ9.38 వరకుయోగం:గండం రా2.03 వరకుకరణం:తైతుల ఉ6.10వరకు తదుపరి గరజి సా6.55 వరకువర్జ్యం:రా10.46 - 12.31దుర్ముహూర్తము:ఉ9.54 - 10.44 మరల మ2.53 - 3.42అమృతకాలం:ఉ7.54 - 9.38రాహుకాలం:మ1.30 - 3.00 యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30 సర్వేజనా సుఖినో భవంతు

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 194 వైఎస్ఆర్/కడప గురువారం 18 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 194 YSR/KADAPA Thursday, 18 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## ప్రధాని మోదీ సినిమా ఫ్లాప్.. కల్యాణ్ బెనర్జీ విమర్శలు

కోల్‌కతా: ఏప్రిల్ 17 (తరణం బ్యూరో)ప్రధాని నరేంద్ర మోదీ తన పదేళ్ల పాలనను ట్రైలర్ అంటున్నారని కానీ సినిమా అంతా ఫ్లాప్ అయిందని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టీఎంసీ) ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎద్దేవా చేశారు.ప్రజలకు హామీలు ఇచ్చి.. నెరవేర్చకుండా కేవలం అబద్ధాలు చెప్పే వ్యక్తి ప్రధాని మోదీ అని మండిపడ్డారు. కల్యాణ్ బెనర్జీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు.'బేటీ బచావో, బేటీ పడావో ప్రచారంలో భాగంగా వేల కోట్ల రూపాయల నిధులను కేంద్ర కేటాయిస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ప్రచారం పేరుతో ఎక్కడెక్కడ ఎంత ఖర్చు చేశారో మాకు జాబితా అందించండి. 2014 నుంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతున్నారు. గత పదేళ్ల పాలనలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి.మోదీ అబద్ధాలు చెప్పే వ్యక్తి. ఆయన ఒక నకిలీ నటుడు. ప్రజలు నకిలీ నటుడు మోదీకి, బీజేపీ ఓటు వేయొద్దు. ప్రధాని మోదీ ట్రైలర్‌లో ఫెయిల్ అయ్యారు. సినిమా కూడా సక్సెస్ కాబోదు. మోదీ ఇక గుజరాత్ వెళ్లిపోతారు. మార్కెట్‌లో మోదీ సినిమా ఎక్కవ కాలం పని చేయదు. విదేశాలకు వెళ్లి కరచాలనాలు చేసే నకిలీ నటుడికి ప్రజలు అస్సలు ఓటువేయొద్దు' అని ఎంపీ కల్యాణ్ బెనర్జీ అన్నారు.ఇక.. జనవరిలో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భారీగా



ఎంపీలను సస్పెండ్ చేసిన విషయంలో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తీరును ఎంపీ కల్యాణ్ బెనర్జీ అనుకరించి వివాదాస్పదమైన విషయం తెలిసిందే.

## భద్రాద్రిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



భద్రాచలం: ఏప్రిల్ 17 (తరణం బ్యూరో)శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా మైదానంలో ఈ వేడుక నిర్వహించారు.భక్తుల జయజయధ్వానాల నడుమ అభిజిత్ లగ్నంలో కల్యాణ క్రతువును వేదపండితులు పూర్తిచేశారు. భద్రాచలం పుర వీధులన్నీ శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీఎస్ శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

## బీజేపీ 150 సీట్లకే పరిమితం:

### రాహుల్ గాంధీ

లక్నో: ఏప్రిల్ 17 (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో కాంగ్రెస్, ఎస్పీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేను. 15-20 రోజుల క్రితం బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో 180 సీట్లు గెలుస్తుందని అనుకున్నా. కానీ, బీజేపీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుంది. బీజేపీ కేవలం 150 సీట్లలో మాత్రమే గెలుస్తుంది. మాకు అన్ని రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందాయి. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది. మాది ఉత్తరప్రదేశ్‌లో చాలా బలమైన కూటమి. మాకు మంచి ఫలితాలు వస్తాయి.గత పదేళ్లలో ప్రధాని మోదీ నోట్లరద్దు చేశారు. బడా వ్యాపారవేత్తల కోసం తప్పడు జీఎస్టీ అమలు చేసి ఉపాధి తగ్గించారు. యువతకు ఉపాధి కోసం మేము 23 విప్లవాత్మకమైన ఆలోచనలు చేశాం. ఉత్తరప్రదేశ్‌లోని గ్రాడ్యుయేట్లు, డిప్లొమా చేసినవారికి అప్రెంటిస్‌షిప్ హక్కును కల్పిస్తాం. యువత బ్యాంకు ఖాతాలో ఏడాదికి లక్ష రూపాయలు జమ చేస్తాం. కోట్లాది మంది యువతకు ఈ హక్కులు కల్పిస్తాం. పేపర్ లీకులు జరగకుండా చట్టం చేస్తాం' అని రాహుల్ గాంధీ తెలిపారు.ప్రధాని మోదీ అవినీతికి ఛాంపియన్ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ ప్రపంచంలోనే అతి పెద్ద దోపిడి పథకమని అన్నారు. అదేవిధంగా అవినీతిలో ప్రధాని మోదీ ఒక ఛాంపియన్ అని మండిపడ్డారు. ప్రధాని స్క్రిప్ట్ ఆధారంగా ఇంటర్వ్యూలో మాట్లడారని ఎద్దేవా చేశారు. 'కొన్ని రోజుల కిత్రం ఓ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మాట్లాడారు.



అందులో ఎన్నికల బాండ్ల గురించి ప్రస్తావించారు. ఎ􏰀న్నికల బాండ్లు రాజకీయాల్లో పారదర్శకత కోసం తీసుకువచ్చామని సమర్థించుకున్నారు. అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసింది. పారదర్శకత కోసమే అయితే బీజేపీకి విరాళాలు ఇచ్చిన వారి పేర్లు ఎందుకు దాచారు. ఏయే తేదీల్లో విరాళాలు అందజేశారో ఎందుకు దాచారు'అని రాహుల్ గాంధీ నిలదీశారు.

## డ్వాక్రా సంఘాలను ప్రభావితం చేసే కార్యక్రమాలు వద్దు

### సీఈవో ముకేశ్‌కుమార్ మీనా ఆదేశాలు



అమరావతి: ఏప్రిల్ 17 (తరణం బ్యూరో)స్వయం సహాయక (డ్వాక్రా) సంఘాల సభ్యులను ప్రభావితం చేసేలా ఎటువంటి కార్యక్రమాలూ నిర్వహించరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖల్లోని అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఎవరైనా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఏ కార్యక్రమాలు నిర్వహించినా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొన్నారు. ఆయా సభ్యులను వ్యక్తిగతంగా, సమూహంగా రాజకీయ పార్టీల అభిప్రాయాలకు అనుకూలంగా గానీ, వ్యతిరేకంగానీ ప్రభావితం చేసేలా సమీకరించడం, అవగాహన, సర్వే వంటి కార్యక్రమాలు నిర్వహించడం చేయకూడదని తెలిపారు. ఈ నిబంధనలు అమలయ్యేలా సెర్ప్ సీఈవో, మెప్మా డైరెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.నోటిఫికేషన్ జారీతో ఎన్నికల ప్రక్రియకు సిద్ధంకండిఈ నెల 18న నోటిఫికేషన్ జారీతో ఆరంభమయ్యే ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు సిద్ధం కావాలని మీనా ఆదేశించారు. శాంతియుతంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. మంగళవారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఓటరు కార్డుల పంపిణీ అంశంపై మే 4న కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుందని, అప్పటికి వీటి పంపిణీ పూర్తికావాలని చెప్పారు. సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదులను సంతృప్తికర స్థాయిలో పరిష్కరిస్తున్నారంటూ జిల్లా ఎన్నికల అధికారులను సీఈవో అభినందించారు. అక్రమంగా సొత్తు తరలింపును నియంత్రించడం, విస్తృత తనిఖీల ద్వారా వాటిని స్వాధీనం చేసుకోవడంలో అనేక జిల్లాల ఎన్నికల అధికారులు ప్రగతి చూపిస్తున్నారని.. కోనసీమ, పల్నాడు, ప్రకాశం, శ్రీసత్యసాయి, పశ్చిమగోదావరి జిల్లాలు మాత్రం ఇందులో వెనుకబడ్డాయని పేర్కొన్నారు.పోలింగ్ రోజుగానీ, ముందు రోజుగానీ రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో ఎంసీఎంసీ కమిటీల ముందస్తు అనుమతి లేకుండా పత్రికల్లో ఎలాంటి రాజకీయ ప్రకటనలు ప్రచురించకూడదని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఏపీలో రామరాజ్యం లాంటి పాలన రావాలి:

### చంద్రబాబు

అమరావతి: ఏప్రిల్ 17 (తరణం బ్యూరో)పాలకులు తన కుటుంబం కంటే ప్రజల ఆనందమే ముఖ్యమని భావించాలని రామ కథ చెబుతోందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఎక్స్ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.త్రేతాయుగం నాటి రామరాజ్యం గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటున్నామంటే.. ప్రజల మనోభావాలకు అనుగుణంగా సాగిన శ్రీరాముడి పాలనే కారణమన్నారు. అలాంటి పాలనలోనే ఊరు పచ్చగా ఉంటుందని.. సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుభిక్షమైన, సుఖశాంతులతో కూడిన రామరాజ్యం లాంటి పాలన రావాలని కోరుకుంటున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.సీతారాముల దయ అందరి కుటుంబాలపై ఉండాలి: లోకేశ్తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపాలనకు పెట్టింది పేరైన శ్రీరామచంద్రమూర్తి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సీతారాముల దయ అందరి కుటుంబాలపై ప్రసరించి సుఖసంతోషాలు,



ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు

## గులకరాయి డ్రామా.. జగన్‌లో మంచి యాక్టింగ్ స్కిల్స్ ఉన్నాయి:

### అచ్చెన్నాయుడు

అమరావతి: ఏప్రిల్ 17 (తరణం బ్యూరో)సానుభూతి కోసం చేసిన గులకరాయి డ్రామాలో బీసీ బిడ్డను బలిచ్చేందుకు సీఎం జగన్ కుట్ర చేశారని తెదేపా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.గతంలో కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డను ఐదేళ్ల పాటు జైలు పాల్జేశారని మండిపడ్డారు. ఇప్పుడు బీసీ వర్గానికి చెందిన అమాయకపు యువకుడిని ఇరికిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయంలో తెదేపాకు సంబంధం ఏమిటని, తమపై నెట్టడానికి సిగ్గనిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పుడు అధికారంలో ఉన్నందున ఈ ఘటనకు బాధ్యత వహించాల్సింది మీరే. చిన్న గులకరాయి తగిలితే ఏదో జరిగిపోయిందంటూ డ్రామాలాడుతున్నారు. జగన్ రెడ్డిలో మంచి యాక్టింగ్ స్కిల్స్ ఉన్నాయి. రాజకీయాలకు బదులు సినిమా ఇండస్ట్రీలోకి వెళ్లి ఉంటే దేశం గర్వించే మంచి నటుడు అయ్యేవారు. 24 క్లైమోర్‌మెన్ బాంబులు పేలి 15 అడుగుల మేర ఎగిరి పడిన వ్యక్తి కూడా ఏ రోజూ సానుభూతి కోసం ప్రయత్నించలేదు. కానీ.. గులకరాయి తగిలితే సానుభూతి డ్రామాలు



ఆడటానికి సిగ్గుగా లేదా? ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నందుకు రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారు" అని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

18.04_Thur-Tharanam 1-8.qxd 4/17/2024 8:01 PM Page 2



# వైసీపీతోనే రాష్ట్రం అభివృద్ధి



సిద్ధవటం ఏప్రిల్ 17(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) వైసీపీతోనే రాష్ట్రం అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైసిపి మండలం ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డికి కుమారుడు భరత్ కుమార్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డిలు అన్నారు మంగళవారం పెద్దపల్లి పంచాయతీ మిట్టపల్లి లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరిట అమ్మ ఒడి,చేయూత,ఆసరా, విద్యాదీవెన,నేతన్న నేస్తం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు ఆ పథకాలు మళ్ళీ ప్రజలకు అందాలంటే వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో కన్వీనర్ నీలకంఠారెడ్డి,కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్,నాయకులు కాడే రమణ,కెవి సుబ్బయ్య, వలిచాన్,కనపర్తి సుబ్బారెడ్డి,మేరువ బాలాజీ,వెంకటసుబ్బయ్య, రావుల సుబ్బారెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, ఎల్ఐసి గంగిరెడ్డి, శోభన్ రెడ్డి కాడే ప్రసాద్, రైతుమిత్ర కన్వీనర్ ఏకుల రామచంద్రారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మదనపల్లి నియోజకవర్గంలో వైకాపా విజయం ఏకపక్షమే.

### మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి.
### ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ కు ఘణ స్వాగతం.
### తట్టి శ్రీనివాసులు రెడ్డి, సిద్ధల దీపా వేమారెడ్డి.





మదనపల్లె ఏప్రిల్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి నియోజకవర్గంలో వైకాపా విజయం ఏకపక్షమే నని మాజీ ఎమ్మెల్సి బి. నరేష్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి తట్టివారిపల్లెలో ఎన్నికల ప్రచారానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఏపీ ఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, వైస్ ఛైర్మన్ నూర్ అజాం, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, యువనాయకులు బి.శశాంక్ రెడ్డిలకు భారీ గజమాలతో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, తట్టివారిపల్లి సర్పంచ్ సిద్ధల దీప, వేమారెడ్డిలు ఘనస్వాగతం పలికారు. అలాగే స్థానిక గ్రామ ప్రజలు మంగళ హారతులతో గడప గడప లో బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ తట్టివారిపల్లి పంచాయతీ ప్రజలు తనపై చూపిన అభిమానం ఎప్పటికి మరువలేమన్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం పంచాయతీ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా నన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేదల వ్యతిరేకులు, పెత్తందారులపై పోరాడు తున్నారని ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనతోనే గ్రామీణ పట్టణ పేద ప్రజల్లో భరోసా కలిగిందన్నారు. వాలంటీర్లు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ప్రత్యక్షంగా లబ్ధి చేకూర్చిందని ఇది వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందన్నారు. అనంతరం తట్టి శ్రీనివాసులు రెడ్డి,సర్పంచ్ సిద్ధల దీపా వేమారెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా అభివర్ణించారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాలలో వెలుగులు నింపాయని గుర్తుచేశారు. తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ ఆశయ సాధన కోసం పనిచేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు యధా విధిగా కొనసాగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని వారు ప్రజలను కోరారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను తిరుగులేని మెజారిటీతో గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. తట్టివారి పల్లిలో ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దండు కరుణాకర్ రెడ్డి, ఆనంద పార్థసారధి, శరత్ రెడ్డి, ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు సాయి శేఖర్ రెడ్డి, బి.ఏ.ఖాజా, నాయకులు జబ్బల శ్రీనివాసులు, డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, నీరుగట్టి రమణ, జేసిఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్, నాగరాజు, బోనాసి జాన్ బాబు, మల్లికార్జున రెడ్డి, వెంకటరమణ, బండి శివన్న పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లిలో ఏప్రిల్ 17 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లె మండలంలో వెలిసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి గుడిలో రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు ఇచ్చిన తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకులు గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం రాజధాని సాధ్యం.

### రెండు లక్షల రుణమాఫీ, రైతులకు 50 శాతం మద్దతు ధర తో ఆర్థికచేయూత.
### ఏపీ న్యాయ యాత్ర బహిరంగ సభలో
### ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.
### టిడిపి వైకాపా జనసేన లు బిజెపి కి
### తొత్తులుగా మారాయిని విమర్శ.





మదనపల్లి ఏప్రిల్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని పూర్తి చేయడం సాధ్యమని న్యాయ యాత్ర బహిరంగసభలో ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ప్రకటించారు. మంగళవారం రాత్రి మదనపల్లి పట్టణం లో బెంగుళూరు బస్టాండ్ నందు జరిగిన ఏపీ న్యాయ యాత్ర బహిరంగ జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన అనంతరం మదనపల్లె పట్టణంలో మొట్ట మొదటి సారిగా కాంగ్రెస్ పార్టీ బహిరంగ సమావేశానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. ఈ పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందనేందుకు కిక్కిరిసిన జనాలే అద్దం పట్టారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ, రైతులకు 50 శాతం మద్దతు ధర తో ఆర్థికచేయూత ను అందిస్తుందన్నారు.బాబు, జగన్,పవన్ లు బిజెపి పార్టీకి తొత్తులుగా మారారని నిప్పులు చెరిగారు. ఏపీకి రాజధాని, పోలవరం, ప్రత్యేక హోదా హామీలు ఏమైయ్యాయింటు అధికార ప్రతిపక్ష పార్టీలపై విరుచుకు పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష పార్టీ నాయకులు చంద్రబాబు పవన్ లపై విమర్శలు ఎక్కుపెట్టారు. దివంగత వైఎస్ఆర్ పాలన లో హంద్రీనీవా కాలువ ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందించాలని తపన పడ్డారని, అందులో 10 శాతం పనులను పూర్తి చేయలేక అధికార, ప్రతిపక్ష పార్టీ ల నాయకులు అసమర్థులుగా మిగిలి పోయారన్నారు. మదనపల్లికి రింగ్ రోడ్డు నిర్మాణం, టమోట ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్, మదనపల్లి చేనేత చీరలకు ప్రత్యేక గుర్తింపు తదితర హామీలు అటకెక్కించారంటూ ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఆయువు పట్టని అధికారం ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్న హామీ బిజెపితో దోస్తీ కోసం తాకట్టు పెట్టారని నిప్పులు చెరిగారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అమరావతిని సింగపూర్ చేస్తానన్నాడు. సీఎం జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానన్నాడు. ఒక్క రాజధాని కూడా లేకుండా పోయిందన్నారు. వైఎస్ఆర్ పాలన లో వ్యవసాయం పండుగైతే నేడు భారం గా మారిందన్నారు. రైతులకు డ్రిప్ పరికరాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని , గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ మాటలకే పరిమితం అయ్యాయిన్నారు. మెగా డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పి ఆరు వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇచ్చారని ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు నిద్రలేచి సిద్ధమంటు మీ ముందుకు వస్తున్నాడని, ఇచ్చిన హామీలు నెరవేర్చి తర్వాత ప్రజల ముందుకు రావాలని నిలదీశారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి, అదే మద్యంతోనే ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ధ్వజ మెత్తారు. ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల కోసం ఆలోచిస్తుందని ఉమ్మడి కూటమి పార్టీ కి ఓటు వేస్తే పోలవరం, ప్రత్యేక హోదా, రాజధాని మర్చిపోవాల్సిందే అన్నారు. ఏపీకి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా ఇస్తుందని, ఆ మాటను నమ్మి ఏపీ రాజకీయాల్లో వచ్చానని స్పష్టం చేశారు. నేను రాజశేఖర్ రెడ్డి బిడ్డను పోలవరం, రాజధాని, ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నాలో నిజాయితీ ఉంది నమ్మండని విజ్ఞప్తి చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గా మల్లెల పవన్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ, రైతులకు 50 శాతం మద్దతుతో ఆర్థికచేయుత, ఉపాధి హామీ కూలీలకు వేతనం 400 కు పెంచుతామని, ఐదు లక్షలతో పక్కా ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని, ప్రతి మహిళా కుటుంబానికి లక్ష రూపాయలు అందిస్తామని, వికలాంగులకు ఆరు వేలు పింఛన్ ఇస్తూ ఇచ్చిన మాట నిలబెట్టు కుంటామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు మీ ఇంటికి తీసుకొస్తామని, హస్తం గుర్తుపై ఓటేసి పవన్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉంటాడని ప్రజలను కోరారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేను నమ్మిన పార్టీ అన్ని రకాలుగా మోసం చేస్తే, నేనున్నానంటూ వైఎస్ షర్మిల రెడ్డి అండగా నిలిచి అవకాశం ఇచ్చారన్నారు. ప్రాణాలకు తెగించి రాక్షస పాలన ను సాగనంపడానికి పోరాడుతున్నారని చెప్పారు. వైసీపీ పాలన లో మదనపల్లి అభివృద్ధి లేకుండా దశాబ్దాల వెనక్కి వెళ్ళిందని విమర్శించారు. సుపరి పాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ రెడ్డి సాహెబ్, సురేంద్ర రెడ్డి, పిఎల్ నరసింహులు, లతో నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించండి..

### వెంకటగిరి అభ్యర్థి రాంకుమార్ రెడ్డి..



నెల్లూరు ఏప్రిల్ 17(తరణం బ్యూరో )వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని వెంకటగిరి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సైదాపురం మండలంలోని రాగనరామాపురం,తోచాం గ్రామాల్లో ఆయన పర్యటించారు.ఆర్.ఆర్ పురం, తోచాం గ్రామాల్లో సుమారు 50 కుటుంబాల వారు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు.వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్,సొసైటీ అధ్యక్షుడు శివకుమార్.సర్పంచి నరసమ్మ. నాయకులు మధు, మలిశెట్టి మధు.శంకరయ్య, కొండయ్య, నరసింహులు,హరియాదవ్,వెంకటేశ్వర్లు యాదవ్, నగేష్,ప్రవేంద్ర, బాలయ్య,రత్నయ్య,రమణయ్య, శివ,తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ రాష్ట్రంలో జగనన్న రామరాజ్యాన్ని తీసుకువద్దాం

### 20,న దక్షణ వైసిపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తాం
### దక్షణ శ్రీ రామనవమి వేడుకల్లో "వాసుపల్లి"



(విశాఖపట్నం.ఏప్రియల్17, తరణం ప్రతినిధి)ఆంధ్ర రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి శ్రీరామరాజ్యాన్ని తీసుకురావాలని దక్షణ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు.శ్రీరామ నవమి పురస్కరించుకునీ వాసుపల్లి గణేష్ కుమార్, కుమారుడు వాసుపల్లి సూర్య సతీసమేతంగా జగదాంబ జంక్షన్ అంబికా బాగ్ శ్రీసీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గంలో31,35,36,37,38,39 మరియు 41,వ వార్డుల పలు ప్రాంతాల్లో బుధవారం జరిగినశ్రీరామ నవమి వేడుకలకు ఆయన పాల్గోని పూజలు చేశారు.అలాగే అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీరాముడి చరిత్ర విన్న, తరించిన ఎంతో పవిత్రమైన మనస్సుతృప్తి కలుగుతుందన్నారు.పేదలంటే ప్రేమ పంచే శ్రీరాముని పాలన అందించి ప్రజల సంతోషమే లక్ష్యంగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని మళ్ళీ తీసుకురావడానికి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ కి వేసి ఆశీర్వచనాలు అందించాలని కోరారు.అలాగే శ్రీరాముని ఆశీస్సులతో ఈ నెల 20 వ తేదిన శనివారం ఉదయం 10 గంటలకు శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి పాదాల చెంత నుండి నామినేషన్ ఉత్సవ్ మొదలై గోశాల ఆసుపత్రి,పంజాబ్ జంక్షన్ టౌన్ కొత్తరోడ్ మీదుగా పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ వారి ఆశీస్సులు తీసుకుని టర్నర్ చౌట్రిలో గల ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి నామినేషన్ వేస్తామన్నారు.టిడిపి,జనసేనా పార్టీ లు ఎన్నికలు తరువాత నామరూపాలుండవన్నారు. జగనన్న ప్రభుత్వం రావడం, వారంతా వైసిపి లో చేరడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు,ఆలయ చైర్మన్లు,వివిధ ఆలయ కమిటీ సభ్యులు,వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం..



నెల్లూరు ఏప్రిల్ 17(తరణం బ్యూరో )శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సైదాపురం మండలంలోని మర్లపూడి గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం మేళతాళాల మధ్య స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని సీతారాముల్ని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.ఉభయ దాతలుగా వెంకటేశ్వర్లు రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

# తన తండ్రి జనార్ రెడ్డి ని ఆదరించినట్లే తనను ఆదరించండి.

### సైదాపురం మండలం ను అభివృద్ధి చేసి చూపిస్తా..
### వైసిపి పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన..
### వెంకటగిరి అభ్యర్థి రాంకుమార్ రెడ్డి..

నెల్లూరు ఏప్రిల్ 17(తరణం బ్యూరో )తన తండ్రి జనార్దన్ రెడ్డిని ఆదరించినట్లే తనను ఆదరించి గెలిపించాలని వెంకటగిరి వైకాపా అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. సైదాపురం మండలంలోని లింగ సముద్రం,తిప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో వైకాపా అద్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. స్దానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.సైదాపురం మండలంలోని లింగసముద్రం, తిప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో వైకాపా అద్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వైకాపా వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. పలువురు వైకాపాలో చేరడంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అభ్యర్ధి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో తన తండ్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని ఆదరించినట్లుగానే మండల ప్రజలు ఆదరించాలని అభ్యర్దించారు. ఇచ్చిన మాటను తప్పనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా తనను,ఎంపిగా గురుమూర్తిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అభివృద్ధి పనులు చేస్తానని



నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వివరించారు. ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, నాయకులు శివకుమార్,మోహన్ రావు, సైదాపురం ఉపసర్పంచి శివకుమార్,సుబ్బారెడ్డి,రాఘవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సర్పంచి వరప్రసాద్, ఉప సర్పంచి వేమయ్య.వెంకట సుబ్బరాజు,కొండూరు శివశంకర్ రాజు, బొలిగర్ల రమణయ్య, చంద్రారెడ్డి,చిరంజీవి,పార్వతి , తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 17 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లి , బజార్ వీధి నందు అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శిస్తూ అగ్నిమపక కరపత్రాలను పంచుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవలెనో అందరి గృహిణులు కి వివరించడమైనది.కార్యక్రమము లో లక్కిరెడ్డిపల్లి ఇంచార్జ్ అగ్నిమపక కేంద్రాధికారి బి సుదర్శన్ రెడ్డి సిబ్బంది తో కలసి పాల్గొనడమైనది

# అంగరంగ వైభవంగా కొత్తపేట శ్రీ పట్టాభి రాముడి ఆలయంలో కళ్యాణ మహోత్సవం

### స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించిన తెదేపా నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులు...
### మడితాటి శ్రీనివాసులురెడ్డి (కోడిశీను) కి బ్యాండు మేళతాలతో ఘన స్వాగతం పలికిన ఆలయం కమిటి సభ్యులు
### స్వామి వారికీ కళ్యాణం , అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించిన కోడిశీను కుటుంబ సభ్యులు
### సీతారామచంద్రుల దివేనలతో ప్రజలు సుఖ సంతోసాలు, ఆయురారోగ్యాలతో ఉండాలన్న కోడిశీను



అన్నమయ్య ఏప్రిల్ 17 (తరుణం బ్యూరో)ఆ శ్రీ రామచంద్ర ప్రభు చల్లని దివేనలతో రాయచోటి ప్రజలకు సుఖ సంతోసాలు,అష్టఇస్వర్య,ఆయరారోగ్యలు సిద్ధించాలని



మనస్పూర్తిగా ఆ భగవంతున్ని కోరుకొంటున్నట్లు తెదేపా నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి(కోడి శీను) తెలిపారు.శ్రీరామనవమి పర్వదినం ను పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా రాయచోటి కొత్తపేట శ్రీ పట్టాభి రామాలయం నందు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారికీ ప్రత్యేక అలంకరణలు పూజలు నిర్వహించారు .ఆలయ అర్చకులు.శ్రీ సీతారామచంద్ర స్వామి వారికీ మడితాటి శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణ మొహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం వేదపండితులు బ్రాహ్మణులచే యజ్ఞోపవీతం, సీతమ్మ రామచంద్ర స్వామి వార్లకు కంకణధారణ, పూలమాల ఉత్సవం, పుష్పమాల , పుష్పోత్సవం బ్రాహ్మణులచే వేద మంత్రోచ్చరణల మధ్య ఆధ్యాత్మిక కల్యాణోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. .మంగళ వాయిద్యాల నడుమ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం అంగరంగ శోభాయమానంగా నిర్వహించారు. బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వివరిస్తూ పూజ నిర్వహించారు. అనంతరం స్వామి వార్ల కల్యాణోత్సవం అత్యంత శోభాయమానంగా జరిగింది. సీతారామచంద్ర స్వామి వార్లకు తలంబ్రాలు, సమర్పణ అనంతరం భక్తులకు తలంబ్రాల పంపిణీ నిర్వహించారు.స్వామివారికి నివేదించిన ప్రత్యేక తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.స్వామి వారి కళ్యాణం ను విక్షేందుకు వందలాది సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.కళ్యాణం అనంతరం మడితాటి శ్రీనివాసులు రెడ్డి అద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి వారు ప్రారంబించారు.అక్కడికి వచ్చిన భక్తులకు మెరుగైన వసతులు ఆలయం కమిటి సభ్యులు కల్పించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా సర్వజనులకు పానకం వడపప్పు వితరణ.

### చలివేద్రం ప్రారంభం.





మదనపల్లి ఏప్రిల్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం కోటవీధిలో మదనపల్లె నవయుగ స్వర్ణ కారుల సంఘం మరియు జువలరీ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నవమి పండుగ ను పురస్కరించుకొని జరిగిన శ్రీరామ నవమి వేడుకలకలకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర స్వర్ణకారుల సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి హాజ రయ్యారు. ఈ సందర్భంగా రాముల వారి భారీ చిత్ర పటానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, సర్వజనులకు పానకం, వడపప్పు పంచిపెట్టారు. అదే విధంగా వేసవిని దృష్టిలో వుంచు కొని ప్రజల దాహర్తి ని తీర్చడం కోసం చలి వేద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ శ్రీ సీతారాముల స్వామి వారి కృప కటాక్షం ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కొరుకొంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.హిందువులు ప్రతి యేటా జరుపుకునే పండుగలలో శ్రీరామనవమి అత్యంత పవిత్రమైనదన్నారు. ఆయన జీవితం మానవాలికి స్ఫూర్తి దాయకం అన్నారు.ఈ కార్యక్రమం లో జువెలరీ షాప్ యజమానులు స్వర్ణకారులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ట్రయల్‌రన్

### ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ...
### ఏర్పాట్లు పూర్తి
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు, ఏప్రిల్ 17(తరణం బ్యూరో )2024 సార్వత్రిక ఎన్నికలకు ఈనెల 18 నుండి నామినేషన్ల ఘట్టం ప్రారంభమవుతుండడంతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ నేతృత్వంలో నామినేషన్ల ట్రయల్‌రన్ విజయవంతంగా నిర్వహించారు. కలెక్టరు వారి చాంబర్‌లో మంగళవారం 11 గంటలకు నామినేషన్ల స్వీకరణ ట్రయల్ రన్ చేపట్టారు. నామినేషన్ ప్రాసెస్ చేయడానికి తగిన సిబ్బందిని నియమించుకుని నామినేషన్ పరిశీలించినారు. ఆ నామినేషన్ వేసిన వ్యక్తికి సంబంధించిన ఓటర్ల జాబితా పరిశీలన, ప్రతిజ్ఞ, ఫీజు చెల్లింపు పత్రాలు అన్ని కాలమ్స్ పూర్తి చేయడం క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తాన్ని ఫొటోగ్రఫీ, వీడియో రికార్డింగ్ చేశారు. నామినేషన్ల స్వీకరణకు ముందస్తుగా చేపట్టిన ఈ ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణకు



ముందస్తుగా ఈ ట్రయల్‌రన్ నిర్వహించినట్లు చెప్పారు. ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఆర్వో కార్యాలయం నామినేషన్ పత్రాలను నిశితంగా పరిశీలిస్తుందన్నారు. ఈ ట్రయల్ రన్‌లో ఇన్‌చార్జి డిఆర్వో బాపిరెడ్డి, ఎఆర్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో వైకాపా లో చేరిన పిచ్చి కుంట కులస్తులు



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 17(తరణం విలేఖరి) : ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో మండలంలోని దిరసవంచ పంచాయతీ పెద్దిరాజుపల్లె బీసీ కాలనీకి చెందిన పలువురు పిచ్చికుంట కులస్తులు సీనియర్ వైకాపా నాయకుడు బిజివేముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా లో చేరారు. ఈ సందర్భంగా పిచ్చికుంట కులస్తులు మాట్లాడుతూ తామందరం ఐక్యంగా వైసీపీకి మద్దతునిస్తూ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి గెలుపు కోసం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుండుపల్లె టౌన్ లో సుగవాసి ప్రసాద్ బాబు ఇంటింటి ప్రచారం

అన్నమయ్య ఏప్రిల్ 17( తరుణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాజంపేట నియోజకవర్గం లోని సుండుపల్లె టౌన్ లో టీడీపీ కార్యలయం వెనుకభాగం,%చీజీ=% కాలిని,హైస్కూల్ రోడ్డు,అరెమ్మగుడి వీధి, చర్చివీధి తదితర ప్రాంతాలలో రాజంపేట నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అఖండ మెజారిటీతో మా అన్న బాలసుబ్రమణ్యం గారిని గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తధితరులు పాల్గొన్నారు.



# వైసీపీకి చిక్కవు...!టీడీపీకి దొరకవు.....!



కడప ఏప్రిల్ 17 (తరణం విలేకరి)ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో పాలక వైఎస్ఆర్ కాంగ్రెస్, విపక్ష టీడీపీ రెండూ గెలుపు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.టీడీపీ ఆవిర్భావం తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో కలిపి 1983 నుంచి 2019 వరకు తొమ్మిది సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు జరుగుతున్న 2024 ఎలక్షన్స్ తెలుగుదేశం పార్టీ ఎదుర్కొంటున్న పదో అసెంబ్లీ ఎన్నికలు.అయితే, ఈ నలభై ఏళ్ల కాలంలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అయిదుసార్లు అధికారంలోకి వచ్చింది. కానీ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీకి కొరుకుడుపడని నియోజకవర్గాలు ఇంకా కొన్ని ఉన్నాయి. ఆ స్థానాలలో టీడీపీ ఇంతవరకు ఒక్కసారి కూడా గెలవలేదు.అందులో కొన్ని నియోజకవర్గాల పునర్విభజన తరువాత 2009లో ఏర్పడినవి కాగా ఇంకొన్ని టీడీపీ ఆవిర్భావానికి ముందు నుంచి మనుగడలో ఉన్న స్థానాలు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ(వైసీపీ) గెలవని సీట్లూ రాష్ట్రంలో ఉన్నాయి.పదమూడేళ్ల వయసు గల ఈ పార్టీ 2012 ఉప ఎన్నికలతో పాటు 2014, 2019 సాధారణ ఎన్నికలను మాత్రమే ఎదుర్కొన్నప్పటికీ గత ఎన్నికలలో 175లో ఏకంగా 151 సీట్లను గెలవడంతో రాష్ట్రంలో మెజారిటీ స్థానాలలో తన ఉనికి చాటుకున్నట్లయింది.కానీ, ఇప్పటికీ ఆ పార్టీ ఖాతా తెరవని నియోజకవర్గాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఆ నియోజకవర్గాలు ఏవి? అక్కడి రాజకీయ పరిస్థితులేమిటి?ఎన్టీ రామారావు 1982 మార్చి నెలలో ఏర్పడిన తెలుగుదేశం పార్టీకి కొద్ది రోజుల కిందటే 42 ఏళ్లు పూర్తయ్యాయి. టీడీపీ ఆవిర్భవించిన ఏడాదికే తొలి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1983లో జరిగిన ఆ అసెంబ్లీ ఎన్నికలలో 294 సీట్లకు గాను 289 చోట్ల పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ 201 సీట్లు సాధించి అధికారంలోకి వచ్చింది.ఆ తరువాత 1985 అసెంబ్లీ ఎన్నికలలో 205 సీట్లకు పోటీ చేసిన ఆ పార్టీ 202 సీట్లు గెలిచి రెండోసారి అధికారం చేపట్టింది.1989లో 74 సీట్లకు పరిమితమై అధికారాన్ని కోల్పోయిన తెలుగుదేశం పార్టీ 1994లో 216 సీట్లు సాధించి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటుచేసింది.1999లో 180 నియోజకవర్గాలలో గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంది. కానీ, 2004 ఎన్నికలలో పెద్ద మొత్తంలో సీట్లను కోల్పోయి 47 స్థానాలకే పరిమితమైంది. 2009లో 92 నియోజకవర్గాలలో విజయం సాధించింది.2014లో కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాలలో 102 చోట్ల తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టింది.2019లో 23 సీట్లకే పరిమితమై అధికారాన్ని కోల్పోయిన తెలుగుదేశం పార్టీ ప్రస్తుత ఎన్నికలలో 144 స్థానాలలో సొంతంగా పోటీ చేస్తోంది. మిగతా 31 సీట్లలో ఆ పార్టీతో పొత్తులో ఉన్న జనసేన, బీజేపీలు పోటీ చేస్తున్నాయి.అయితే, ఇప్పటివరకు జరిగిన 9 అసెంబ్లీ ఎన్నికలలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని నియోజకవర్గాలలో ఒక్కసారి కూడా ఆ పార్టీ గెలవలేదు.దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ స్థానం ఎక్కడ?పట్టుచిక్కని పులివెందులకడప జిల్లాలోని పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంతవరకు ఒక్కసారి కూడా గెలవలేదు.ఇది మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి పూర్తిగా పట్టున్న నియోజకవర్గం. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానికి ముందు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన, ఆయన కుటుంబీకులు గెలుస్తూ వచ్చారు.రాజశేఖర్ రెడ్డి ఇక్కడ పోటీలో నిలవడానికి ముందు 1955 నుంచి 1972 వరకు నాలుగు ఎన్నికలలో మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి పెంచికల బసిరెడ్డి గెలిచారు. మధ్యలో 1962లో స్వతంత్ర అభ్యర్థి చవ్వా బాలి రెడ్డి గెలిచారు.కడప జిల్లాలో చిత్రావతి నదిపై నిర్మించిన రిజర్వాయర్‌కు ఈ బసిరెడ్డి పేరే పెట్టారు.ఆ తరువాత 1978లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తొలిసారి ఈ నియోజకవర్గంలో పోటీ చేసినప్పటి నుంచి ఆ కుటుంబానికి చెందినవారే గెలుస్తున్నారు ఈ నియోజకవర్గంలో.1978, 1983, 1985 ఎన్నికలలో రాజశేఖర్ రెడ్డి వరుసగా మూడుసార్లు ఇక్కడ విజయం సాధించారు.1989లో రాజశేఖర్ రెడ్డి కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయడంతో పులివెందులలో ఆయన సోదరుడు వైఎస్ వివేకానందరెడ్డి పోటీ చేసి గెలిచారు.1991లో వివేకానందరెడ్డి రాజీనామా చేయడంతో పులివెందులకు జరిగిన ఉప ఎన్నికలలో రాజశేఖర్ రెడ్డి బాబాయి(రాజారెడ్డికి సోదరుడు), నేత్ర వైద్యుడు అయిన వైఎస్ పురుషోత్తమరెడ్డి పోటీ చేసి గెలిచారు.అనంతరం 1994 ఎన్నికలలో మళ్లీ వివేకానందరెడ్డే పోటీ చేసి విజయం సాధించారు.1999లో రాజశేఖర్ రెడ్డి కడప లోక్‌సభ స్థానానికి బదులు పులివెందుల అసెంబ్లీ స్థానానికి మళ్లీ పోటీ చేశారు. అప్పటి నుంచి అంటే 1999, 2004, 2009 ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు పులివెందుల నుంచి గెలిచారు.అనంతరం రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంతో 2010లో జరిగిన ఉప ఎన్నికలలో ఆయన భార్య వైఎస్ విజయమ్మ పోటీ చేసి గెలిచారు.కానీ, అక్కడికి కొద్దిరోజులలోనే కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ స్థాపించడంతో ఆయనతో పాటు విజయమ్మ కూడా కాంగ్రెస్‌కు, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో పులివెందులకు మరోసారి ఉప ఎన్నిక అనివార్యమైంది.ఆ ఉప ఎన్నికలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున విజయమ్మ పులివెందుల నుంచి గెలిచారు.అనంతరం 2014లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2019లోనూ ఆయన అదే స్థానం నుంచి పోటీ చేసి అసెంబ్లీకి ఎన్నికవడంతో పాటు తన పార్టీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి అయ్యారు.ఇలా 1978 నుంచి 2019 వరకు మూడు ఉప ఎన్నికలతో కలిపి మొత్తం 13 సార్లు పులివెందుల నుంచి కాంగ్రెస్ తరఫున వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి చెందిన అయిదుగురు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్, వైసీపీ, ఒకసారి ఇండిపెండెంట్ అభ్యర్థి గెలవడమే తప్ప తెలుగుదేశం మాత్రం ఇంతవరకు బోణీ చేయలేకపోయింది.ప్రస్తుత 2024 ఎన్నికలలో సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి వైసీపీ నుంచి, బీటెక్ రవి టీడీపీ నుంచి పోటీ చేస్తున్నారు.యర్రగొండపాలెంలో..ప్రకాశం జిల్లాలో నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ఎస్సీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గం యర్రగొండపాలెం. 1955లో ఏర్పడిన ఈ నియోజకవర్గం 1972 తరువాత రద్దయింది. మళ్లీ మూడు దశాబ్దాల తరువాత 2009 నుంచి ఉనికిలోకి వచ్చింది. అయితే, 1972 వరకు జనరల్ నియోజకవర్గంగా ఉన్న ఇది 2009 నుంచి ఎస్సీ రిజర్వ్‌డ్‌గా మారింది.కాగా 1978 నుంచి 2004 వరకు దాదాపు ఇదే పరిధిలో ఉన్న కంభం నియోజకవర్గంలో మాత్రం టీడీపీ రెండు సార్లు గెలిచింది. ఒక ఉప ఎన్నిక సహా ఎనిమిది సార్లు యర్రగొండపాలెం నియోజకవర్గానికి ఎన్నికలు జరగ్గా నాలుగుసార్లు కాంగ్రెస్ పార్టీ, రెండు సార్లు సీపీఐ, రెండు సార్లు వైసీపీ గెలిచాయి. జగన్ కేబినెట్లో మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేశ్ ఈ నియోజకవర్గంలో 2009, 2019 ఎన్నికలలో రెండుసార్లు గెలిచారు.అంతకుముందు 1962, 1967లో పూల సుబ్బయ్య ఇక్కడ రెండుసార్లు గెలిచారు. వీరిద్దరు మినహా ఈ నియోజకవర్గంలో రెండు సార్లు గెలిచిన నేతలు వేరే ఎవరూ లేరు.సీపీఐ నుంచి రెండు సార్లు ఈ నియోజకవర్గంలో విజయం సాధించిన పూల సుబ్బయ్య పేరునే వెలిగొండ ప్రాజెక్టుకు పెట్టారు.ప్రస్తుత ఎన్నికలలో సిటింగ్ ఎమ్మెల్యే ఆదిమూలపు సురేశ్‌కు వైసీపీ ఇక్కడ సీటివ్వలేదు. ఆయన స్థానంలో గూడూరి చంద్రశేఖర్‌కు అవకాశం ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థిగా ఎరిక్షన్ బాబును ప్రకటించింది.డీలిమిటేషన్ తరువాతీలిమిటేషన్ తరువాత ఏర్పడిన మరికొన్ని నియోజకవర్గాలలోనూ టీడీపీ ఇంతవరకు విజయం సాధించలేదు. అలాంటివాటిలో పూతలపట్టు, రంపచోడవరం, రాజాం, శ్రీశైలం ఉన్నాయి.వీటితో పాటు నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలోనూ టీడీపీకి విజయం దక్కలేదు.కానీ, 2009లో ఇవి రెండు నియోజకవర్గాలుగా ఏర్పడడానికి ముందు ఉనికిలో ఉన్న నెల్లూరు స్థానంలో టీడీపీ 1983, 1994 ఎన్నికలలో విజయాన్ని అందుకుంది.2009కి ముందు నుంచి ఉంటూ ఇప్పటికీ కొనసాగుతున్న నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ సక్సెస్ రేట్ బాగా తక్కువగా ఉన్నవి ఇంకో రెండు ఉన్నాయి.అవి కోడుమూరు, విజయవాడ వెస్ట్ నియోజకవర్గాలు.కొరుకుడుపడని కోడుమూరుకర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచింది ఒక్కసారే.1985లో తెలుగుదేశం పార్టీ నుంచి ఇక్కడ శిఖామణి విజయం సాధించిన తరువాత ఆ పార్టీ నుంచి ఇంకెవరూ ఇక్కడ విజయాన్ని అందుకోలేదు.ఖామణి 1985 తరువాత 1994, 1999, 2004లో ఈ నియోజకవర్గంలో గెలిచినప్పటికీ ఆ మూడుసార్లూ ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థులపై విజయం సాధించారు.ప్రస్తుత ఎన్నికలలో కోడుమూరు నుంచి టీడీపీ అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి పేరు ప్రకటించారు. వైసీపీ నుంచి ఆదిమూలపు సతీశ్ పోటీలో ఉంటున్నారు.విజయవాడలో పరాజయాలుఇక ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డున ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి నలభై ఏళ్లుగా విజయం ఊరిస్తోంది. టీడీపీ ఆవిర్భావం తరువాత జరిగిన తొలి ఎన్నికలైన 1983లో ఆ పార్టీ విజయవాడ వెస్ట్‌లో గెలిచింది.ఆ తరువాత ఇంతవరకు మళ్లీ ఆ పార్టీకి అక్కడ గెలుపు దక్కలేదు. 1983లో బీఎస్ జయరాజు తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచారు.ఈ నియోజకవర్గానికి మొత్తం 12 సార్లు ఎన్నికలు జరగ్గా అయిదుసార్లు కాంగ్రెస్ పార్టీ, మూడుసార్లు కమ్యూనిస్ట్ పార్టీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు, టీడీపీ, ప్రజారాజ్యం పార్టీలు ఒక్కొక్కసారి గెలిచాయి.2024 అసెంబ్లీ ఎన్నికలలో విజయవాడ వెస్ట్ సీటు నుంచి పోటీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ షేక్ అసీఫ్ పేరు ప్రకటించగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా బీజేపీ నేత సుజనాచౌదరిని ప్రకటించారు.దీంతో ఈ ఎన్నికలలోనూ ఈ సీటు టీడీపీ ఖాతాలో పడే అవకాశం లేదు.ఈ సీట్లకు ఫ్యాన్ గాలి తగల్లేదుతెలుగుదేశం ఇంతవరకు ఒక్కసారి కూడా గెలవని నియోజకవర్గాలున్నట్లే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా ఇంతవరకు గెలవని నియోజకవర్గాలు రాష్ట్రంలో ఉన్నాయి.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మొట్టమొదట 2012 ఉప ఎన్నికలలో పోటీ చేసింది. ప్రస్తుత ఏపీలోని 17 సీట్లకు పోటీ చేసి అందులో 15 సీట్లు గెలిచింది. అనంతరం 2014లో ప్రస్తుత ఏపీలోని 67 సీట్లను గెలిచింది. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో ఏపీలోని 175 సీట్లకు గాను 151 చోట్ల వైసీపీ గెలిచింది.2019 ఫలితాల ప్రకారం చూస్తే ఆ ఎన్నికలలో ఏపీలోని 24 స్థానాలలో వైసీపీ గెలవలేదు. కానీ, అందులో కొన్ని చోట్ల వైసీపీ 2014, 2012లో విజయం సాధించింది.వైసీపీ ఇప్పటికీ గెలవని నియోజకవర్గాలలో మొదట చెప్పుకోవాల్సినవి టెక్కలి, హిందూపురం, కుప్పం వంటి నియోజకవర్గాలు. ఇవి టీడీపీకి పట్టున్న నియోజకవర్గాలు కావడంతో వైసీపీ ఇక్కడ విజయం సాధించలేకపోతోంది.టెక్కలిలో దక్కని గెలుపుతెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం ఇది.1983 నుంచి ఇప్పటివరకు ఒక ఉప ఎన్నికతో కలిపి మూడు సార్లు ఇక్కడ టీడీపీ ఓటమి పాలైంది. మిగతా అన్నిసార్లూ ఆ పార్టీయే గెలుస్తోంది.వైసీపీ ఆవిర్భావం తరువాత 2014లో దువ్వాడ శ్రీనివాస్, 2019లో పేరాడ తిలక్ ఇక్కడ పోటీ చేసినా అచ్చెన్నాయుడి చేతిలో ఓటమి పాలయ్యారు.ప్రస్తుత ఎన్నికలలో టీడీపీ నుంచి అచ్చెన్నాయుడే మరోసారి పోటీ చేస్తుండగా వైసీపీ నుంచి దువ్వాడ శ్రీనివాస్ పేరును ఆ పార్టీ ప్రకటించింది.హిందూపురం అందని ద్రాక్షా?రాయలసీమలోని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ ఇంతవరకు గెలవలేదు. ఈ నియోజకవర్గం టీడీపీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది. 1983లో టీడీపీ ఇక్కడ తొలిసారి పోటీ చేసినప్పటి నుంచి ఆ పార్టీ అభ్యర్థులు తప్ప వేరే ఎవరూ గెలవలేదు.ఈ నియోజకవర్గం నుంచి ఎన్టీ రామారావు మూడుసార్లు పోటీ చేసి గెలవగా ఆయన కుమారుడు హరికృష్ణ 1996 ఉప ఎన్నికలో గెలిచారు.2014 నుంచి ఇక్కడ ఎన్టీ రామారావు మరో కుమారుడు, నటుడు నందమూరి బాలకృష్ణ గెలుస్తున్నారు. వైసీపీ నుంచి 2014లో నవీన్ నిశ్చల్, 2019లో షేక్ మహ్మద్ ఇక్బాల్ పోటీ చేశారు. రెండుసార్లూ ఇక్కడ టీడీపీ అభ్యర్థి బాలకృష్ణ విజయం సాధించారు.టీడీపీ ఆవిర్భావం తరువాత ఇక్కడ వేరే ఏ పార్టీ గెలవలేదు. అయితే, ఈసారి ఎలాగైనా ఇక్కడ చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని ఓడిస్తామని వైసీపీ ముఖ్యనేతలు తరచూ అంటున్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్, చిత్తూరు జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు ఎంపీ మిథున్ రెడ్డి సహా వైసీపీ నేతలు తరచూ ఇదే మాట అంటున్నారు.'వై నాట్ 175' అనే నినాదం వినిపిస్తూ కుప్పంలోనూ గెలుస్తామని చెప్పుకొస్తున్నారు.కుప్పంలో చంద్రబాబు బోగస్ ఓట్లతో గెలుస్తున్నారని ఆరోపిస్తూ ఎలక్షన్ కమిషన్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేశారు వైసీపీ నాయకులు.అదేసమయంలో టీడీపీ నాయకులు కూడా వైసీపీ నేతలు తప్పుడు ఫిర్యాదులతో అక్రమంగా ఓట్లను తొలగిస్తున్నారని ప్రత్యారోపణలు చేస్తున్నారు.కుప్పంలో తనను ఓడించడం వైసీపీ తరం కాదంటూ చంద్రబాబు కూడా ధీటుగా స్పందిస్తున్నారు.మరోవైపు హంద్రీనీవా ప్రాజెక్ట్ నీరు కుప్పం నియోజకవర్గానికి తీసుకొచ్చామంటూ వైసీపీ ఓట్లు అడుగుతోంది. ఆ ప్రాజెక్టు తన హయాంలోనే 90 శాతం పూర్తయిందని.. మంసారి తనను గెలిపిస్తే హంద్రీనీవా నీటితో కుప్పం నియోజకవర్గంలోని చెరువులన్నీ నింపుతానని చంద్రబాబు చెప్తున్నారు.ఇలా.. రెండు పార్టీలు ఇప్పుడు అక్కడ గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.2014, 2019 ఎన్నికలలో వైసీపీ నుంచి ఇక్కడ కె.చంద్రమౌళి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుత 2024 ఎన్నికలలో ఆయన కుమారుడు కె.ఎస్.భరత్‌ను వైసీపీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. టీడీపీ నుంచి చంద్రబాబు నాయుడు మరోసారి ఇక్కడ పోటీ చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లే నిర్ణయాత్మక శక్తిగా మారబోతున్నారా.? చీరాలలో..చీరాల నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు విజయం సాధించలేదు.చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ ఆయన గత ఎన్నికలలో గెలిచింది మాత్రం తెలుగుదేశం పార్టీ నుంచి.2019లో ఆమంచి కృష్ణమోహన్, 2014లో యడం బాలాజీ చీరాల నుంచి వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు.2014లో ఇక్కడ ఆమంచి కృష్ణమోహన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అనంతరం ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2019 ఎన్నికలలో పోటీ చేశారు. కానీ, ఆ ఎన్నికలలో ఆయన ఓటమి పాలయ్యారు.2019లో ఆమంచి కృష్ణమోహన్‌పై టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచిన కరణం బలరాం అనంతర కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రస్తుతం కరణం బలరాం కుమారుడు కరణం వెంకటేశ్‌కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల టికెట్ కేటాయించింది. టీడీపీ నుంచి మద్దులూరి మాలకొండయ్య యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క సీటు, ఒక శాతం ఓటు కూడా లేని బీజేపీతో స్నేహం కోసం ప్రధాన పార్టీలు ఎందుకు ఆరాటపడుతున్నాయి20 డిసెంబర్ 2023ఒకే దేశం ఒకే ఎన్నికలు: అమలు చేయడానికి మోదీ ప్రభుత్వం ముందున్న మార్గాలివే...గన్నవరంలో..ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గన్నవరం అసెంబ్లీ స్థానంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇంతవరకు విజయం దక్కలేదు.గన్నవరంలో కమ్యూనిస్ట్ పార్టీ నుంచి పుచ్చలపల్లి సుందరయ్య మూడు సార్లు గెలిచారు. సుందరయ్య తరువాత ఈ నియోజకవర్గంలో వరుసగా రెండుసార్లు గెలిచింది వల్లభనేని వంశీయే.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇక్కడ 2014లో దుట్టా రామచంద్రరావు, 2019లో యార్లగడ్డ వెంకటరావు పోటీ చేశారు.రెండు సందర్భాలలో తెలుగుదేశం అభ్యర్థి వల్లభనేని వంశీ ఇక్కడ విజయం సాధించారు. అయితే, 2019 ఎన్నికల తరువాత వంశీ టీడీపీని వీడి వైసీపీ పక్షం వహించారు.ప్రస్తుత ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా వల్లభనేని వంశీ, టీడీపీ నుంచి యార్లగడ్డ వెంకటరావు పోటీ చేస్తున్నారు.ఇవే కాకుండా గుంటూరు వెస్ట్, ఇచ్ఛాపురం, పెద్దాపురం, కొండెపి, పాలకొల్లు, ఉండి, రేపల్లె, విజయవాడ ఈస్ట్ నియోజకవర్గాలలోనూ వైసీపీ ఇంతవరకు గెలవలేదు.వీటిలో ఇచ్ఛాపురం, ఉండి నియోజకవర్గాలలో 2004లో తప్ప టీడీపీ ఆవిర్భావం తరువాత అన్ని ఎన్నికలలోనూ టీడీపీయే గెలిచింది.వైసీపీ ఆవిర్భావం తరువాత కూడా ఈ పరిస్థితి మారలేదు.మరోవైపు 2009 తరువాత కొత్తగా ఏర్పడిన వైజాగ్ ఈస్ట్, వైజాగ్ నార్త్, వైజాగ్ సౌత్, వైజాగ్ వెస్ట్, మండపేట, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాలలోనూ వైసీపీ ఇంతవరకు బోణీ చేయలేదు.మరి 2024 ఎన్నికలలో టీడీపీ, వైసీపీలు తమకు ఇంతవరకు పట్టుచిక్కని నియోజకవర్గాల్లో ఈసారైనా గెలుస్తాయో లేదో చూడాలి.

# ఘనంగా సీతారాముల కళ్యాణం..



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 17(తరణం విలేఖరిపర్వదినాన్నిపురస్కరించుకుని లక్కిరెడ్డిపల్లి మండలంలోని సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. అనంతరం మేళతాళాల మధ్య స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పాల్గొని సీతారాముల్ని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.ఉభయ దారులు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.

**కన్నుల పండుగగా కళ్యాణోత్సవం, ఊరేగింపు.**
**భక్తులకు అన్నప్రసాద వితరణ.**



మదనపల్లి ఏప్రిల్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం అమినేని వీధిలో గల శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు జరిగాయి. బుధవారం ఉదయం నుండి ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. శతాబ్దాల చరిత్ర కలిగి ఒకప్పుడు బడిగా ఉన్నది నేడు గుడిగా మారి ఆధ్యాత్మిక కేంద్రం అయ్యింది. నాయకులు భవానీ ప్రసాద్, స్థానిక వార్డు కౌన్సిలర్ గిరిజ సాయి శేఖర్ రెడ్డి, దుగ్గి రెడ్డి ల పర్యవేక్షణ లో జరిగిన వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సీతారాముల వారిని దర్శించుకుని కృపా కటాక్షానికి పాత్రులు అయ్యారు. ఆలయం లో మురళీధర శర్మ, రమేష్ శర్మ మోహన్ లు స్వామి వారికి అభిషేకం నిర్వహించడం తో పాటు కన్నుల పండుగగా సీతారాముల స్వామి వారి కల్యాణోత్సవం మరియు సాయంత్రం ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా ముత్యాల హారం వేలం వేయడం జరిగింది. భక్తులు దాతలు సహాయ సహకారాలతో ఆలయంలో ధూప దీప నైవేద్యాలు కొనసాగు తున్నాయి. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ సాయి శేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. కాగా ఆలయంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, కిరణ్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి సాయి శేఖర్ రెడ్డి, భవానీ ప్రసాద్ లు స్వామి వారి దర్శనం ఏర్పాటు చేసి, దుశ్శాలువ తో సన్మానించారు. అలాగే తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అనంతరం మనూజ రెడ్డి మాట్లాడుతు పుర ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సీతారాముల ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ జీవన ప్రయాణం సాగించి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. సాయి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, జయప్రదం చేసిన భక్తులందరికీ ధన్యవాదాలు చెప్పారు.

# కోదండ రాముడిని దర్శించుకున్న - చమర్తి

**- రాముని చల్లని దీవెనలతో త్వరలోనే రాష్ట్రంలో బాబు పాలన**

**ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని విశ్వాసం**



ఒంటిమిట్ట ఏప్రిల్ 17 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా ఒంటిమిట్ట కోదండరామాలయం నందు రాముల వారిని దర్శించుకుని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ టిడిపి అధినేత చంద్రబాబు మరియు వారి కుటుంబానికి శ్రీరాముల వారి ఆశీస్సుల తోపాటు,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర భవిష్యత్ ఎన్డీఏ కూటమి తోనే సాధ్యమని వ్యాఖ్యానించారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు ఎంపీ స్థానాన్ని కూడా గెలవబోతున్నామని చమర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీనియర్ నాయకులు శివారెడ్డి,యువ నాయకులు హరినాథ్ రెడ్డి,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు,పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పోలి శివకుమార్, జి.వి. సుబ్బరాజు, సింగన పరశురాం నాయుడు,సూర్య నారాయణ రాజు,మామిళ్ళ శ్రీహరి,మైనారిటీ నాయకులు రంతు,బోడిచెర్ల శ్రీనివాసులు,చౌడయ్య,లక్ష్మీ రెడ్డి శరత్ రెడ్డి,గంగిరెడ్డి,ఎల్లయ్య వెంకట్రామిరెడ్డి,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

18.04_Thur-Tharanam 1-8.qxd 4/17/2024 8:01 PM Page 5



# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

### ఎన్నికల నిబంధనల పై సిబ్బందికి అవగాహన..కమీషనర్ అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, సైబరాబాద్ జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపి లు ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ..లోక్ సభ ఎన్నికలను పకడ్భద్భందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. సైబరాబాద్ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా ఉచితాలను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి ఎన్నికల నిబంధనల పై అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఇంతకు ముందు ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యల పై పూర్తి





నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలను విధిగా పర్యటిస్తూ అట్టి ప్రాంతాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్, మాదాపూర్ డీసీపీ డా.జి.వినీత్, మేడ్చల్ డీసీపీ నితికా పంత్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, డీసీపీ ఈఓ డబ్ల్యు కె.ప్రసాద్, ఉమెన్, చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, ఎస్బి డీసీపీ సాయిశ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డివి శ్రీనివాసరావు, మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్, ఏడీసీపీలు, ఏసీపీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోమరగౌని శంకర గౌడ్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన..సీఎం రేవంత్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు వేం నరందర్ రెడ్డి, టూరిజాం డెవలప్మెంట్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోమరగౌని శంకర్ గౌడ్, వారితో పాటు చేరిన కే.వెంకటేష్ గౌడ్, కే.తులసీ దానం గౌడ్, శ్రీశైలం, చందు, జి. మహావీర్ సింగ్, చంద్రశేఖర్ చారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మన్నెపల్లి సాంబ శివరావు, నర్సింహా గౌడ్, యాదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నలగండ్ల హుడాలో ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సాహంలోపాల్గొన్న..మధుసూదన్ రావు





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శ్రీ రామ నవమి పండుగను పుర్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నలగండ్ల హూడ కాలనిలో సీత రామ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సీతారామ కళ్యాణ మహోత్సవం జరుపుతారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సీతారామ కళ్యాణ మహోత్సవంలో కాలనీ వాసుల తో పాటు చుట్టుపక్కల కాలనీ వాసులు, భక్తులు, కాలనీ కమిటీ నాయకులు విజయేందర్, కరుణాకర్, మధు సుధన్ రావు, శ్రీధర్, విజయ్, వ్యసుబ్బరాజు, నాగేష్, రమణ, విజయ్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అయోధ్య రాముడి నుదుటన సూర్య కిరణాలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):అయోధ్య ఆలయ మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోకి అద్దాలు, కటకాలతో కూడిన సాంకేతిక యంత్రాంగం సాయంతో ఈ సూర్యతిలకం ప్రదర్శనకు ఏర్పాట్లు చేశారు. బాలరాముడి నుదిటిపై కన్పించిన సూర్య తిలకంతో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడిలోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. సూర్యతిలకం కోసం ఏర్పాట్లు ఇలామూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు శాస్త్రవేత్తలు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఈ విధంగా ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.సూర్యతిలకం కోసం ఏర్పాట్లు ఇలా మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు శాస్త్రవేత్తలు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపు లోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఈ విధంగా ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.గేర్ టీత్ మెకానిజంతో ప్రతి సంవత్సరం ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు ఉంటాయి?





గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో 'గేర్ టీత్ మెకానిజం' ఉపయోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఏర్పాటు చేశారు. అది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు శాస్త్రవేత్తలు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 సంవత్సరాలు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీసులు ప్రజాలందరిపై ఉండాలి..

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి.. వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానంలో జరిగిన శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ల 33వ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతినగర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న..కాట సుధా శ్రీనివాస్ గౌడ్



పఠాన్ చేరు, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో శ్రీరామనవమి సందర్భంగా 112 డివిజన్ రామచంద్రాపురం పరిధిలోని జ్యోతినగర్ కాలనీ లోని శ్రీ కోదండరామ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ..పుణ్య దంపతులైన సీతా రాముల శుభాశీస్సులతో అందరి మనసులు ఎప్పుడూ మంచి ఆలోచనలతో ఉండాలని ఆశిస్తూ అందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తి వాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని మృతదేహం



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనిచందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి 09.30 గంటల సమయంలో డ్యూటీలో ఉన్న పెట్రోలింగ్ సిబ్బందికి లింగంపల్లి రైల్వే స్టేషన్ లోని 1వ ప్లాట్ ఫోరంలో సుమారు 40-45 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి గుర్తు తెలియని మృతదేహం గురించి సమాచారం అందింది. సమీపంలోని వ్యక్తులతో విచారణ జరిపిన మృతుడు ప్లాస్టిక్ బాటిళ్లు, వ్యర్థ పదార్థాలను సేకరించి రైల్వే స్టేషన్ చుట్టూ తిరిగేవాడు. మృతదేహాన్ని పరిశీలించినప్పుడు అతని శరీరంపై ఎటువంటి గాయాలు లేవు అతను ఆరోగ్య సమస్యల కారణంగా మరణించి ఉండవచ్చు లేదా సన్ స్ట్రోక్ కావచ్చు. మృతుడు గుర్తు తెలియని వ్యక్తి అని, ఎవరైనా గుర్తుపడితే చందానగర్ పోలీస్ స్టేషన్ కు తెలియ జేయాలన్నారు. దీనిపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ సీతారాముల ఆశీసులు ప్రజాలందరిపై ఉండాలి.

### .జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అపర్ణ సైబర్ కమ్యూని గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి అల్లుడు రాజేష్ రెడ్డి, నాయకులు మనెపల్లి సాంబశివరావు, భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు గిరి బాబు, డీసీసీ ఉపాధ్యక్షులు బోల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కే.సురేష్ గౌడ్, నవీన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మనోజ్, రవి కుమార్, రాంబాబు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

18.04_Thur-Tharanam 1-8.qxd 4/17/2024 8:01 PM Page 6



# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేద్రంను ప్రారంభించిన..తాడిబోయిన రామస్వామి యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఔటరు రింగు రోడ్డు పైన వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికై చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సత్యసాయి సేవా సంస్థలు మానవసేవే మాధవసేవ, మాధవసేవే మానవసేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు అని సత్యసాయి సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీసీ రామన్న, పి రామారావు, దయాసాగర్, బి.లక్ష్మి నారాయణ, ఏ.కనుంగో, టి.రాహుల్ సాగర్, కె దీప్తి, టి. ఉషారాణి, బి.అరుణ, రాంమోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి భూమి పూజ వేద పండితులు బ్రహ్మశ్రీ వీరభద్ర శర్మ



ఖానాపూర్ ఏప్రిల్ 17(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్లో గల అతి ప్రాచీన సీతారామచంద్రాలయం ఇరుకైన ప్రదేశంలో ఉండడం వల్ల కొత్త ఆలయ నిర్మాణానికి శ్రీరామనవమి సందర్భంగా కోదాడకు చెందిన బ్రహ్మశ్రీ వీరభద్ర శర్మ భూమి పూజ నిర్వహించారు అత్యంత వైభవంగా నిర్మించేందుకు ఆలయ కమిటీ పూనుకుంది ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం దంపతులు ఆలయ ధర్మకర్త సంతోష్,సతీష్ రావు ల కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ అయిందల జనార్ధన్ డాక్టర్ రాము, అల్లాడి వెంకటేశ్వర్లుదంపతులు బిజెపి పట్టణ అధ్యక్షులు ఎంపీటీసీ నాయిని సంతోష్ స్రవంతి ఎంపిటిసి జన్నారం విజయలక్ష్మి శంకర్ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు పండితులు రామకృష్ణ శర్మ రాఘవ శర్మ రాజు శర్మ పాల్గొనగా వచ్చేఏటికల్లా ఆలయ నిర్మాణం పూర్తి గా వింప చేయాలని ఆ సీతా రామచంద్రులను వేడుకున్నారు భూ స్థల దాత శ్రీనివాసరావు చందు రాణి దంపతులను సన్మానించారు ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు

# ఉట్నూర్ కళ్యాణం లో ఎంఎల్ఏ దంపతులు



ఖానాపూర్ ఏప్రిల్ 17(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గంలోనిఉట్నూర్ మండల కేంద్రం రామాలయంలో రామనవమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి కృపా కాటక్షలతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు కడం మండల కేంద్రంలో మండలంలోని మస్కాపూర్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం జరిగింది ఈ సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం , రామనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం

ఖానాపూర్ ఏప్రిల్ 17(తరణం బ్యూరో) హైందవ పండగల్లో అత్యంత పవిత్రమైన పండగ శ్రీరామనవమి ఈ సందర్భంగా పవిత్ర గోదావరి నది ఉత్తర వాహిని గౌతమి తీరాన వెలసిన ఖానాపూర్ లోని శ్రీరామ్ నగర్ లో గల అతి ప్రాచీనశ్రీ సీతారామచంద్ర ఆలయంలో ఘనంగా కళ్యాణోత్సవం బుదవారం జరిగింది సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా వేద పండితులు రామోజీల రామకృష్ణ శర్మ రాఘవ శర్మ మున్నపంతులు రాజు శర్మ కోదాడ వీరభద్ర శర్మలు తంతు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు దంపతులు స్వామివారి కల్యాణానికి సీతారాముల తరఫున కూర్చుని సాంప్రదాయ సిద్ధంగా అక్షింతల తాంబూలాలతో కట్న కానుకలతో కల్యాణోత్సవం జరిపించారు ప్రతి భక్తునికి అర్థమయ్యే విధంగా సీతారాముల చరిత్రను రాఘవ శర్మ మున్నపంతులు వివరించగా కళ్యాణంతో జరిగే ఆయా గ్రామాల శుభ ఫలితాల గూర్చి రామకృష్ణ శర్మ రాజశేఖర శర్మ లు వివరించారు వేలాదిగా పాల్గొన్న భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు తీసుకొని ఒడి బియ్యం పోసి అక్షింతలు వేసి కళ్యాణ ముత్యాల అక్షితల్ని వెంట తీసుకెళ్లారు ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం జరగక భక్తులంతా అన్నదానంలో పాల్గొని పూజించారులోక సుభిక్షం కొరకు ప్రతి ఏట నిర్వహించే సీతారాముల కళ్యాణం ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీరామ్ నగర్ ఆలయ కమిటీతో పాటు హనుమాన్ దీక్ష భక్తులు సహాయ సహకారాలు అందించారు స్వామివారి కట్న కానుకలు వివిధ విరాళాలను ఘంటసాల గంగాధర్ ప్రేక్షకులకు వివరించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



ఖానాపూర్ ఎస్సై లింబా ద్రి బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలను పరిరక్షించారు కళ్యాణోత్సవానికి పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు

# మనం మనిషిగా పుట్టడమే ఒక అద్భుతం

**-డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్.**

హైదరాబాద్ ఏప్రిల్ 17 (తరణం బ్యూరో) ముడిపడుతున్న బంధాలన్ని వరాలు, ఎదురు పడుతున్న అడ్డంకులన్నీ మనకు విలువైన పాఠాలు, మనల్ని వదిలి వెళ్లిపోయే వారికి దారి ఇచ్చేయాలి ,నమ్మి ఉన్న వారికి ప్రాణమైనా ఇచ్చి కాపాడుకోవాలి అని డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు.ప్రతి జీవుడూ తన గత కర్మల భారాన్ని మోస్తూ, రాబోయే భవిష్యత్తుని నిర్మించుకుంటూ ఉంటాడు, ఆత్మసాక్షాత్కారమే జీవనపరమావధి, అది పరిపూర్ణంగా సాధించే వరకూ ఈ అశాశ్వత జనన మరణ వలయంలో తిరుగాడుతూనే ఉంటాం. అది ఎక్కడ ఎలా లభ్యమవుతుంది అనే ప్రశ్న వస్తే భౌతికంగా కనిపించే వాటిలో అది లభ్యం కాదు అని చెప్పాలి,మన దృష్టిని మరల్చి అంతర్ముఖం చేయాలి, అంతర్ముఖం అవడం అంటే శూన్యంలోకి దృష్టి సారించడం కాదు, అది మనిషిలో ఒక నూతన ఆరంభానికి నాంది,దీనికై మనలోని ఆత్మ చైతన్యాన్ని జాగృతం చేయవలసి ఉంటుంది. అది సాధింపబడినపుడు అంతరాత్మ యొక్క అసలు వైభవం వెలుగులోకి వస్తుంది, విజయం ఒక ప్రయాణం మాత్రమే,గమ్యం కాదు,జీవితంలో కొన్నిసార్లు విఫలం కావచ్చు,సఫలం అవవడానికి ఎన్నో అవకాశాలు ఉంటాయి,జీవితంలో కోట్లు సంపాదించిన కలగని ఆనందం,ఒక మంచి మిత్రుడు పొందినప్పుడు కలుగుతుంది.కష్ట కాలానికి మీరు కూడ



బెట్టిన కోట్లు ఉంటాయో లేదో తెలియదు కానీ మంచి మిత్రుడు ఎప్పుడూ మీ వెంట, వెన్నంటే ఉంటాడు.పొడువైన గోర్లు కత్తిరిస్తాం కానీ వేళ్ళను కత్తిరించుకోము అలాగే అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు అహంకారాన్ని ప్రక్కన పెట్టాలే కానీ అనుభందాన్ని వదులుకోకూడదు.

# ఈ నెల 19 న యంసిపిఐ(యు) అభ్యర్థి కామ్రేడ్ వనం సుధాకర్ నామినేషన్ దాఖలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం 18వ లోక్ సభ ఎన్నికలకు తెలంగాణలో మే 13న జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ నియోకవర్గానికి బిఎల్ఎఫ్ బలపర్చిన యంసిపిఐ(యు) అభ్యర్థి కామ్రేడ్ వనం సుధాకర్ నామినేషన్ ఈ నెల 19న రాజేంద్రనగర్ లోని చేవెళ్ల పార్లమెంట్ ఆర్.ఓ ఆఫీస్ లో దాఖలు చేస్తున్నామని యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మైదంశెట్టి రమేష్ అన్నారు. 19న జరుగనున్న కార్యక్రమ విజయవంతానికి యం.ఏ.నగర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశంలో పది సంవత్సరాలు పరిపాలన చేసిన బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగ ఉల్లంఘన జరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే దేశ ఆర్థిక ప్రజా జీవన ఇచ్చిందాన్ని చేసే పెట్టుబడిదారి ఆర్థిక విధానాన్ని అవలంబించిన కాంగ్రెస్ పాలన కూడా ఈ దేశానికి ప్రమాదకరమని అన్నారు. ప్రస్తుత భారత దేశ ఆర్థిక సామాజిక రాజకీయ వ్యవస్థను సరైన సక్రమ మార్గంలో నడిపించాలంటే నూటికి 93 శాతంగా ఉన్న బహుజనలు చట్టసభలకు వెళ్లాలని, దోపిడీ వివక్ష లేని భారత సమాజాన్ని నిర్మాణం చేయాలని, అలాగే దేశంలో సమానత్వ సాధన కోసం హక్కుల పరిరక్షణ కోసం కుల మతా నిర్మూలనకు బలమైన ఉద్యమాల నిర్మించడానికి వామపక్షాల ఐక్యత జరగాలని కాంక్షించే వామపక్ష సామాజిక స్వామికి ప్రజాతంత్ర శక్తులు దేశ పార్లమెంట్లో అధికారంలో ఉండాలని అప్పుడే భారత వ్యవస్థ సుస్థిరంగా ఉంటుందని అందుకు ప్రయత్నంగా ఈ రాష్ట్రంలో మూడు స్థానాలలో ఎంసిపిఐ(యు) పోటీ చేస్తుందని మిగతా స్థానాల్లో మతోన్మాద బిజెపి, పెట్టుబడిదారీ ఆర్థిక విధానానికి ముడిబడి ఉన్న కాంగ్రెస్లను వ్యతిరేకిస్తూ వామపక్ష సామాజిక అభ్యర్థులకు ఎంసిపిఐ(యు) మద్దతు తెలుపుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగానే ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా బాధ్యత నిర్వహిస్తున్న కామ్రేడ్ వనం సుధాకర్ ని చేవెళ్ల పార్లమెంటు నియోజక



వర్గానికి బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐ(యు) అభ్యర్థిగా ఈనెల 19న ఉదయం పది గంటలకు నామినేషన్ దాఖలు చేయించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమానికి ఎంసిపిఐ(యు( పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి, బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. కావున రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పార్టీ నాయకత్వం, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) అభ్యర్థి వనం సుధాకర్ తో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య,వి తుకారాం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె మురళి, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, మియాపూర్ డివిజన్ నాయకులు గూడ లావణ్య, లలిత, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాములవారి కల్యాణోత్సవం ఏర్పాట్లు పరిశీలన





ఒంటిమిట్ట ఏప్రిల్ 17 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం రోజున భక్తుల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లను టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, వైఎస్సార్ జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ కలిసి బుధవారం పరిశీలించారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట బందోబస్తు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్ టిసి బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదము కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది తదితర అంశాలపై సమీక్షించారు. అంతకుముందు ఒంటిమిట్ట ఆలయం వద్దగల పరిపాలన భవనంలో జేఈవో టీటీడీ, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో కడప జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ వెంకటరాముడు, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఇ(ఎలక్ట్రికల్స్) వెంకటేశ్వర్లు, విజివో బాలిరెడ్డి, డెప్యూటీ ఈవోలు నటేష్ బాబు, రాజేంద్ర ఇతర అధికారులు ఉన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి...

### శ్రీరామనవమి వేడుకల్లో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి , మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు.



అన్నమయ్య ఏప్రిల్ 17( తరణం బ్యూరో) సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు ఆశీస్సులుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు ఆకాంక్షించారు. సొంతూరు రామాపురం మండలం, సుద్దమల్ల గ్రామం, ఎర్రంరెడ్డిగారి పల్లెలోని రామాలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డిలు కుటుంభ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో , వైభవోపేతంగా సీతారాముల కళ్యాణం ను నిర్వహించారు.శ్రీరాముడి కరుణా కటాక్షాలుతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ శాంతులుతో జీవించాలని శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి లు ఆకాంక్షించారు.

## వైభవంగా ధ్వజారోహణం





ఒంటిమిట్ట ఏప్రిల్ 17 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో బుధవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10.30 నుండి 11 గంటల మధ్య మిథున లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జేఈఓ వీరబ్రహ్మం మాట్లాడుతూ ధ్వజారోహణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్టు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రధానంగా ఏప్రిల్ 20న హనుమంత వాహనం, ఏప్రిల్ 22న కల్యాణోత్సవం, ఏప్రిల్ 23న రథోత్సవం, ఏప్రిల్ 25న చక్రస్నానం జరుగుతాయన్నారు. ఏప్రిల్ 22న సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కల్యాణానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపడతామన్నారు కంకణబట్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మీలనం నిర్వహించామన్నారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెప్పారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్టు వివరించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ నాగేశ్వరరావు, ఎస్ ఈ జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, విజివో బాలి రెడ్డి,ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు.



కమలాపురం,(తరణంవిలేకరీ)కమలాపురం మండలం మచిరెడ్డిపల్లి లోని పుత్తా నరసింహ రెడ్డి స్వ గృహం లో పెద్దచెప్పాలి గ్రామానికి చెందిన 20కుటుంబలు మాజీ సర్పంచ్ సుధాకర్ ,శ్రీను వారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీరాష్ట్రఉపాధ్యక్షుడుపుత్తా నరసింహ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు.

## మదనపల్లె అభివృద్ధి చెందాలంటే వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలి.

### ఇంటింటి ప్రచారం నేతల వినతి.



మదనపల్లి ఏప్రిల్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణ, నియోజక వర్గం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి మిధున్ రెడ్డి లను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిరహించారు. బుధవారం పట్టణం లోని 8 మరియు 9 వార్డు లలో కౌన్సిలర్లు పాల్ చంద్ర శేఖర్ మరియు పసుపు పొడి రవి ల ఆధ్వర్యంలో జరిగిన ప్రచారానికి ముఖ్య అతిధులుగా నిస్సార్ అహ్మద్ సతీమణి మరియు ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి, జిల్లా క్రిస్టియన్ జనరల్ సెక్రెటరీ రాజేష్, జేసిఎస్ మండల ఇన్చార్జి బావజాన్, వైసిపి నాయకులు రఫీ, షఫీ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా షమీమ్ అస్లాం మాట్లాడుతూ నిస్సార్ అహమ్మద్, మిధున్ రెడ్డి లను గెలిపిస్తే పట్టణ అభివృద్ధి వేగం గా జరుగు తుందని, సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల యధావిధిగా కొనసాగాలంటే తిరిగి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైసిపి అధికారంలోకి రావాలన్నారు. కావున ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన జననేత జగన్ ను గెలిపించే బాధ్యత ప్రజలే తీసుకోవాలని కోరారు. రెండవ సారి అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. పాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వార్డులో ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని ప్రజలు గుర్తించి వైఎస్ఆర్సిపిని గెలిపించడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కులమత రాజకీయాలకు అతీతంగా అవినీతికి అవకాశం లేకుండా పేదరికమే అర్హతగా అభివృద్ధి ఫలాలు అందాలంటే వైసిపి అభ్యర్థులను ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే సంక్షేమ పథకాలు..

### గూడూరు అభ్యర్థి మేరిగా మురళీధర్.



నెల్లూరు ఏప్రిల్ 17(తరణం బ్యూరో )వైకాపా గూడూరు అభ్యర్థి మేరిగ మురళీధర్ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. కోట మండలంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.వచ్చే ఎన్నికల్లో వైకాపానుఆదరించాలని,జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎం చేయాలని నాయకులు కోరారు.కోట మండలంలోని యమదిన్నె పాళెం,కొత్తపట్నం,వావిళ్ళ దొరువు, గోవిందపల్లి, పట్టపుపాళెం, సిద్దవరం,ఉత్తమ నెల్లూరు,కర్లపూడి,దొరువుకట్ట,అల్లంపాడు తదితర గ్రామాల్లో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి అద్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్ది మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. గ్రామాల్లోని ప్రజలు వారికి హారతులు పట్టారు. బాణాసంచా నడుమ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకుని ముఖ్యమంత్రిగా చేసుకోకపోతే ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందవని తెలిపారు. గూడూరు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, యరటపల్లి మధుసూదన్ రెడ్డి, షేక్. మొబీన్ బాష, నర్రమాల రమణయ్య, చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి, పాదర్తి రాధాకృష్ణ రెడ్డి,దేవారెడ్డి నాగూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి కళ్యాణానికి తలంబ్రాల తయారీ

### - రాములవారి సేవలో శ్రీవారి సేవకులు



ఒంటిమిట్ట ఏప్రిల్ 17 తరణం విలేఖరి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 22న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో బుధవారం తలంబ్రాల ప్యాకింగ్‌ను జేఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో ప్రారంభించినట్లు తెలిపారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఏసి వద్దకు తీసుకొచ్చారన్నారు. శ్రీ సీతా రామ కళ్యాణం తాళంబ్రాలలో పసుపు వినియోగించేందుకు ఏప్రిల్ 13న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. కడప, అన్నమయ్య జిల్లాలతో పాటు కర్నూలు, రాజమండ్రి నుండే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు శ్రీవారి సేవకులు వచ్చినట్లు ఆయన తెలిపారు. దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 1.20 లక్షల తలంబ్రాల ప్యాకెట్లను తయారు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, విజివో బాలిరెడ్డి, డెప్యూటీ ఈవోలు ప్రశాంతి, హరికృష్ణ, గుణ భూషణ్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 30 బస్తాల బియ్యం వితరణ




ఒంటిమిట్ట ఏప్రిల్ 17 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని ఎస్టీయూ ఏపీ సంఘానికి చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి కోదండ రాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కోసం తమ వంతు సహాయ సహకారాలను అందించారు. 30 బస్తాలు బియ్యం,100కిలోలు, 10 కిలోల క్యారెట్, పచ్చిమిరప 2కిలోలు అన్నదానముకు టిటిడి అధికారులకు బుధవారం అందజేయడం జరిగిందని ఒంటిమిట్ట మండలం మాజీ ఎస్టీయూ ఏపీ అధ్యక్షుడు పెంచలయ్య తెలిపారు. ఆయన బుధవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ ఏప్రిల్ 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఒంటిమిట్ట మండలం ఉపాధ్యాయ

ఉపాధ్యాయుల, ఎంఈఓ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. శ్రీవారి సేవకుల సహాయానికి తమ మండల పరిధిలో ఉపాధ్యాయులను వినియోగించుకోవలసిందిగా టిటిడి అధికారులను కోరారు. ఉపాధ్యాయ సంఘాల తరఫున బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని వారు అన్నారు. ఈ సహాయ సహకార కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట మండలానికి చెందిన ఎస్టీయూ ఏపీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎంఈఓ లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రశాంత వాతావరణంలో.. ఎన్నికలు జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలి

### -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయరామరాజు
### -జిల్లా ఎస్పీతో కలిసి సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై పాత్రికేయులతో సమావేశం
### -ఏప్రిల్ 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ జారీ, అదేరోజు నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ



కడప, ఏప్రిల్ 17 (తరణం బ్యూరో): సాధారణ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా... ప్రతి ఒక్కరూ సహకరించాలని.. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కడప పార్లమెంట్ నియోజకవర్గం తోపాటు, జిల్లాలోని అన్ని అన్ని నియోజకవర్గ స్థానాలకు కేంద్ర ఎన్నికల కమీషన్.. ఈ నెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో.. బుధవారం కలెక్టరేట్ విసి హాలులో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తోకలిసి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణకు గాను.. మార్చి 16న కేంద్ర ఎన్నికల కమీషన్ షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని, అదే రోజు నుండి జిల్లా అంతటా మోడల్ కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి ఆ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంభందించి పోలింగ్ సిబ్బంది సిద్ధంగా ఉందని.. అందుకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు.. వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో.. ఈవిఎం, వివి ప్యాడ్స్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని ... ఈవిఎం, వివి ప్యాడ్స్ తగినన్ని మనకు ఉన్నాయన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతవరంలో పారదర్శకంగా నిర్వహించడానికి ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్, ఎంసిఎంసి బృందాలను.. సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈవిఎం, వివి ప్యాడ్స్ ను అన్ని రాజకీయ పార్టీల నేతల సమక్షంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్, సిబ్బంది విధులకు మొదటి రెండమైజేషన్ పూర్తి చేశామన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా కూడా.. అవసరమైన భద్రతా సిబ్బందికి డ్యూటీలు కేటాయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. జిల్లా సరిహద్దుల్లోని అన్ని చెక్ పోస్టులతో పాటు.. జిల్లా వ్యాప్తంగా గట్టి భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి.. అక్రమ నగదు, వస్తు రవాణా జరగకుండా కట్టుదిట్టం చేయడమైనదన్నారు. ఎవరైనా.. అధిక మొత్తంలో నగదు, బంగారు నగలు, వస్త్రాలు తదితర వస్తువుల కొనుగోలుకు సంబందించిన డాక్యుమెంట్లను.. దగ్గర ఉంచుకుని ప్రయాణించాల్సి వుంటుందన్నారు. పోలింగ్ స్టేషన్లలో పూర్తి స్థాయి భద్రత ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, అదనపు బలగాలు, వీలయితే ప్రత్యేక ఫోర్సును ఉపయోగిస్తామన్నారు. అందులో భాగంగా కంట్రోల్ రూములు 24 గంటలు అందుబాటులో ఉన్నాయన్నారు. మోడల్ కోడ్ అమలులో ఉండటం వల్ల... జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ - నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పాటించాల్సిన గైడ్ లైన్స్ ను జిల్లా కలెక్టర్ వివరించారుపార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి ఆ రోజు నుండి 25వ తేదీ వరకు అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ గడువు, మే 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించేలా.. ఇప్పటికే ఎన్నికల కమీషన్ షెడ్యూలు ఖరారు చేసిందన్నారు. మన వైఎస్ఆర్ జిల్లాలో ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సంసిద్ధంగా ఉందని, ఈ ఎన్నికలలో ఆర్హత ఉన్న ప్రతి ఓటరును భాగస్వామ్యాన్ని చేయడానికి అన్ని సదుపాయాలను కల్పించామన్నారు.పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటీసు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వీకరించడం ప్రారంభమవుతుందన్నారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని నియోజికవర్గాలలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికల పబ్లిక్ నోటీసు విడుదల చేసి అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వీకరించడం చేపడతారన్నారు. ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థులు, తమ నామినేషన్ పత్రాలను తేది:18.04.2024 నుండి తేది:25.04.2024 వరకు ప్రభుత్వ సెలవు దినములలో మినహా ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద దాఖలు చేసుకోవచ్చును. లేదా %ంబజఱఅస్త్ఱు.వఎఱ.స్త్రశీఙ.ఱఅ% నందు ఆన్లైన్ లో కూడా తమ నామినేషన్ లను దాఖలు చేయవచ్చున్నారు. కడప లోక్ సభ నియోజికవర్గానికి కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా ఎన్నికల అధికారి మరియు, కడప లోక్ సభ నియోజకవర్గం (21) ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, ఆయా శాసన సభ నియోజకవర్గ కేంద్రాల యందలి ఎన్నికల అధికారికి నామినేషన్ లను అందజేయవచ్చును. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ల పత్రాలు దాఖలు చేయవచ్చున్నారు.గుర్తింపు పొందిన రాష్ట్ర లేదా జాతీయ పార్టీ అభ్యర్థి కోసం అదే నియోజకవర్గంలో ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుందని తెలిపారు.గుర్తింపు లేని పార్టీ అభ్యర్థి లేదా స్వతంత్రత అభ్యర్థి కోసం అదే నియోజికవర్గంలో 10 మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన ఖర్చు కోసం అభ్యర్థి పేరు మీద ఒక అకౌంట్ మాత్రమే తెరచి వాటి నకలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.%వీూ%కి పోటి చేసే జనరల్ అభ్యర్థికి రూ.25 వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ.12,500 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. అలాగే.. %మీూూ% కు పోటీచేసే జనరల్ అభ్యర్థికి రూ.10 వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ.5,000 చెల్లించాలన్నారు.భ్యర్థులు తమ డిపాజిట్ మొత్తం నగదు గా కానీ చలానా ద్వారా కానీ సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేయవచ్చును. చెక్కులు స్వీకరించబడవని వివరించారు.నామినేషన్ దాఖలు చేసే సమయంలో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలి. అందులో అభ్యర్థి వివరాలు, ఆస్తి వివరాలు తదితర వివరాలన్నీ సరైనవిగా ఉండాలన్నారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోపలకి అభ్యర్థి వెంట కేవలం నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోకి రావడానికి 03 వాహనాలు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు.రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధి వరకే కాన్వాయ్ అనుమతి ఉంటుందని.. అక్కడి నుండి అభ్యర్థి లేదా అతనితో పాటు వెళ్లేవారికి మూడు (03)క వాహనాలకు మాత్రమే పర్మిషన్ వుంటుందన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే (1o4) అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. నామినేషన్ పత్రంతో పాటు ప్రతి అభ్యర్థి క్రిమినల్ కేసులు, ఆస్తులు, అప్పులు మరియు విద్యార్హతలకు సంబంధించిన సమాచారాన్ని ఫారమ్-26లో 1 క్లాస్ మేజిస్ట్రేట్/ నోటరీ పబ్లిక్/ ఉన్నతాధికారులు నియమించిన ఓత్స్ కమిషనర్ ఎదుట విధిగా ప్రమాణం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు.అఫిడవిట్లోని ప్రతి పేజీపై సంబంధిత డిపోనెంట్ సంతకం చేయాలి లేదా ప్రతి పేజీపై అఫిడవిట్ ప్రమాణం చేసిన నోటరీ/ఓత్ కమీషనర్/మేజిస్ట్రేట్ స్టాంపును కలిగి ఉండాలన్నారు.అభ్యర్థి వివిధ నియోజకవర్గాలకు చెందిన ఓటరుగా ఉన్నప్పుడు, అభ్యర్థి నామినేషన్ పత్రాలతో పాటు ధృవీకరించబడిన ఓటర్ల జాబితాను కూడా దాఖలు చేయాలన్నారు.అభ్యర్థి నామినేషన్ తేదీకి ఒక రోజు ముందుగా ఎన్నికల ఖర్చు కోసం ప్రత్యేకంగా, వారి పేరున బ్యాంక్ ఖాతాను తెరవాలని.. అలాగే నామినేషన్ పత్రాలతో పాటు ఖాతా వివరాల జిరాక్స్ కాపీని %=ూ% కి అందించాల్సి ఉంటుందన్నారుఅభ్యర్థి ఇటీవలి (నోటిఫికేషన్ తేదీకి 3 నెలల ముందు కాలంలో) తీయించుకున్న ఫోటోలను (పరిమాణం 2 శ 2.5 ఎనేషన్ పత్రాలతో పాటు %=ూ% కి సమర్పించాల్సి ఉంటుందన్నారు.అభ్యర్థి ఆన్ లైన్ ద్వారా కూడా నామినేషన్ ఫారమ్ను సువిధ పోర్టల్ని ఉపయోగించి ఇ-అఫిడవిట్ను పూరించవచ్చున్నారుఅయితే డాక్యుమెంట్ సమర్పణ మాత్రం సంబంధిత ఆర్.ఓ.కు చేయాలని, అందుకు షెడ్యూల్ కూడా చేసుకోవచ్చున్నారు.అయితే ఆన్లైన్ నామినేషన్ సబ్మిట్ వేసినవారు.. ఆ తర్వాత, ప్రింట్ తీసుకొని, ప్రతిపాదకులు/అభ్యర్థి సంతకం చేసి, ఫిజికల్ రూపంలో కి సమర్పించాలన్నారు.

# అంగనంపూడి షిరిడి సాయి మందిరంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

**ధర్మాల వ్యాస శర్మ**



కడప ఏప్రిల్ 17 (తరణం విలేకరి) అంగనపూడి షీరిడి సాయి మందిరంలో 25 సంవత్సరం నుంచి ధర్మాల వ్యాసశర్మ, సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుచున్నాయి, ఈ సంవత్సరం కూడా దంపతుల ఆధ్వర్యంలో కనుల పండగ గా శ్రీరామనవమి ఉత్సవాలు జరిగాయి . శ్రీ రామ నవమి ఉత్సవాల తో పాటు షిర్డీ లో ఈ రోజు జరిగే ఉరుసు ఉత్సవం కూడా బాబా గుడి లో జరిపించడం జరిగింది.అగనంపూడి శిరిడి సాయి దేవస్థానం కమిటీ చైర్మన్ కొయ్య వెంకటరమణారెడ్డి విదేశీ పర్యటనలో ఉండగా ఆయన సలహా మేరకు ఈ ఉత్సవాలు జరిగాయి. ఉత్సవాలకు అన్నదానానికి మురళి నగర్ చెందిన శ్రీనివాసరావు పద్మజా దంపతులు విరాళం అందించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పి రామారావు శకుంతల జి శంభుడు లీలావతి సి ఎల్ ఎన్ రాజు మరియు కమిటీ సభ్యులు ఆర్ సత్య శ్రీదేవి, ఎం పద్మావతి, కన్నమ్మ,టోపి రాజు, పవన్, నవీన్ పాల్గొని ఈ కార్యక్రమంలో జయప్రదం చేయడం జరిగినది

# భూమి విషయంలో తనను చంపుతామని బెదిరిస్తున్నారు.

### తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు.

మదనపల్లె ఏప్రిల్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : భూవివాదం లో భాగంగా ఓ వ్యక్తి తన అనుచరులతో కలిసి చంపుతామని బెదిరిస్తున్నాడని బాధితుడు గొల్ల భాస్కర్ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశం లో ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడి కథనం మేరకు వివరాలు మదనపల్లె మండలం, వలసపల్లె గ్రామానికి చెందిన మల్లప్ప కుమారుడు, గొల్ల భాస్కర్ వికలాంగుడు. ఈనేపథ్యంలో మల్లప్పకు 1986లో 2 - 73 ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటి నుంచి ఆ భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే మదనపల్లెకు చెందిన పి.జైపాల్ ఆ భూమి తనదేనంటూ నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి న్యాయం కోరుతూ కోర్టును ఆశ్రయించాడు. దీంతో న్యాయస్థానం తప్పుడు కేసుగా భావించి కొట్టివేసింది. పైగా నకిలీ పట్టాను కూడా రద్దు చేసింది. అప్పటి నుంచి ఇరువర్గాల మధ్య వివాదం నడుస్తోంది. ఇదిలావుండగా 2019లో మల్లప్ప మరణించాడు. దాంతో భాస్కర్ పొలంలో వ్యవసాయం చేసు కుంటుండగా జైపాల్ అడ్డుకుంటూ గొడవలకు పాల్పడుతున్నాడు. పొలంలోకి ప్రవేశిస్తే చంపుతానంటూ బెదిరిస్తున్నాడు. దీంతో భాస్కర్ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి న్యాయం చేయాలని వేడు కుంటున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని భాస్కర్ విజ్ఞప్తి చేశాడు.

# పాత కక్షలతో దాడి



అన్నమయ్య ఏప్రిల్ 17( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోనిసంబేపల్లి మండలం దేవపట్ల నాయనివారిపల్లికి చెందిన చలపతి నాయుడు పై పాత కక్షల తో గంగాధర్ , బెల్లమోడు , శ్రీ కాంత్, మరొక వ్యక్తి,నలుగురు కలిసి దాడి చేసినట్లు బాధితులు తెలిపారు.చలపతి నాయుడు సంబేపల్లికి వచ్చి తన కార్యక్రమాలు ముగించుకొని దేవపట్లకు వెళుతూ ఉండగా అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దారి కాపు కాచి దాడికి పాల్పడ్డారు అని అన్నారు. గ్రామానికి చెందిన దేవాలయం విషయంలో గతంలో ఘర్షణకు దిగిన ఇరువర్గాలు అది మనసులో పెట్టుకొని చలపతి నాయుడు పై దాడి చేసారని అన్నారు . సంబేపల్లి పోలీసులు ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం

### 24 న చంద్రబాబు, పవన్ ల బహిరంగ సభను జయప్రదం చేయండి
### టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ దీపక్ రెడ్డి



రాజంపేట.ఏప్రిల్.17(తరణంప్రతినిది)టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమని టిడిపి జోనల్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి తెలియజేశారు. బుధవారం ఆయన ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, అసెంబ్లీ అభ్యర్థి శుభవార్త సుబ్రహ్మణ్యం లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ పత్రికలు, ప్రసార మాధ్యమాలు ఎన్డీఏ కూటమి భారీ విజయం సొంతం చేసుకోబోతున్నట్లు వెల్లడిస్తున్నాయని అన్నారు. జాతీయ మీడియా నిర్వహించిన 11 సర్వేలు సైతం రెండు నుంచి ఏడు పార్లమెంట్ స్థానాలలో మాత్రమే వైసిపి దక్కించుకుంటుందని సర్వేలు చెబుతున్నాయని వివరించారు. గత రెండు నెలలుగా వైసిపి గ్రాఫ్ పూర్తిగా పడిపోతూ వస్తోందని తెలిపారు. వైసీపీ నేతలు జగన్ రెడ్డికి తగిలిన గులకరాయితో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి అభ్యర్థులు అపారమైన ఆత్మవిశ్వాసంతో ఉన్నారని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తమ పార్టీ 24 ఎంపీ స్థానాలలో విజయకేతనం ఎగురవేయనున్నట్లు విశ్వాసంతో ఉన్నారని వివరించారు. రాజంపేట నియోజకవర్గం లో చమర్తి జగన్మోహన్ రాజు చేసిన సేవలు, పార్టీ కోసం ఆయన చేసిన త్యాగాలు అధిష్టానం గుర్తించిందని, కూటమి అధికారంలోకి రాగానే చమర్తికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని, నియోజకవర్గంలో ఆయన భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజంపేటలో ఉండే టిడిపి క్యాడర్ అందరూ కలిసి పనిచేయడం జరుగుతుందని అన్నారు. రాజంపేట టిడిపిలో ఎటువంటి విభేదాలు లేవని తక్కువ రోజుల్లోనే అందర్నీ కలుపుకొని పోయి ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం కు పనిచేయడం జరుగుతుందన్నారు. రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు రాక్షస పాలనను అంతముందించే సమయం ఆసన్నమైందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయడం జరుగుతుందని వివరించారు. అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రచార సమయంలో టిడిపికి ప్రజలలో ఉన్న ఆదరణ స్పష్టమవుతోందని, ఎన్నికలలో ప్రజలు తనకు బ్రహ్మరథం పట్టడం ఖాయమని తెలిపారు. ఈనెల 24వ తేదీన తన నామినేషన్ ఘట్టానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు పాల్గొంటున్నారని, ఈ సందర్భంగా రాజంపేటలో సాయంత్రం ఏర్పాటు చేయబోవు బహిరంగ సభకు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండలాధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు పాల్గొన్నారు.

# శేష వాహనంపై కోదండ రాముడు



ఒంటిమిట్ట ఏప్రిల్ 17 తరణం విలేఖరిఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజైనా బుధవారం సీతారామ లక్ష్మణ మూర్తులు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. విద్యుత్ కాంతుల నడుమ స్వామివారిని వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలోవిచ్చేశారు. కర్ణాటక వాయిద్యాలు, కోలాటం నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామివారి మాడ వీధులలో విహరిస్తూ ఉండగాభక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. స్వామివారు రెండవ రోజైన గురువారం ఉదయం వేణు గాన అలంకారంలోనూ, రాత్రి హంస వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, విజివో బాలిరెడ్డి, డెప్యూటీ ఈవోలు ప్రశాంతి, హరికృష్ణ, గుణ భూషణ్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.